# ఒక పిలుపులో పిలిచితే పలుకుతావుటా

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో



ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా
నా పిలుపులో కులుకుతావటా ఓ ఓ
ఆపద మొక్కుల స్వామీ
నీ సన్నిధే నా పెన్నిధీ (ఒక పిలుపులో)

కొండంత దేవుడవని
కొండంత ఆశతో
కొండ చేర వచ్చినాను
అండ చేర్చి కావుమయ్యా (ఒక పిలుపులో)

వడ్డి కాసు వాడవటా
వడ్డీ వడ్డీ గుంజుతావటా
అసలు లేని దానవయ్యా
వెతలు బాపి కావుమయ్యా (ఒక పిలుపులో)

అభయ హస్తమున్నదటా
అభయ మూర్తి నీవేనట
అభయ దాన మొసంగి మాకూ
భవ తరణ పదమ్ము చూపుము

ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా
నా పిలుపులో కులుకుతావటా ఓ ఓ
ఆపద మొక్కుల స్వామీ
నీ సన్నిధే నా పెన్నిధీ


మాగంటి వంశీమోహన్ www.maganti.org contact@maganti.org